# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
శనివారం
2.08.2025

సంపుటి : 15 సంచిక : 321
పేజీలు : 7 వెల : రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## రెజ్లర్ల పతక జోరు..

గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో జరుగుతున్న అండర్-17 వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ రెజ్లర్లు పతకాల పంట పండించారు. గురువారం రాత్రి జరిగిన పలు మ్యాచ్‌లలో రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యం దక్కించుకున్నారు. మహిళల 43 కిలోల విభాగంలో రచన.. 3-0తో హువాంగ్ (చైనా)ను మట్టికరిపించగా 65 కిలోల విభాగంలో అశ్విని సైతం 3-0తో ముఖాయో (ఉజ్బెకిస్థాన్)ను చిత్తు చేసి పసిడి నెగ్గింది. 57 కిలోల విభాగంలో మోని రజతం గెలవగా 73 కిలోల కేటగిరీలో కాజల్ సైతం సిల్వర్ సాధించింది. 49 కిలోల విభాగంలో కోమల్ వర్మ కాంస్యం గెలిచింది.



## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట లభించింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగంతో బీజేపీ పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని తన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు కోర్టు విచారిస్తున్నందున ఈకేసును కొట్టి వేయాలని హైకోర్టులో సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు శుక్రవారం కేసును కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# పత్రం కాదు.. పేదల గౌరవ చిహ్నం

# రేషన్ కార్డు



### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**చట్టం, రంగారెడ్డి ప్రతినిధి:** రేషన్ కార్డు కేవలం పత్రం కాదు... ప్రతి పేద కుటుంబానికి అది ఆత్మగౌరవానికి నిలువెత్తు గుర్తు'' అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కర్మంఘాట్‌లో ఏర్పాటు చేసిన కొత్త కాపు యాదవ్ రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.

**ఆరు హామీల అమలుపై స్పష్టత**

ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సేవలు ఇప్పటికే అందిస్తున్నామని, మిగిలిన హామీలను కూడా త్వరలో అమలు చేస్తామని వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూ.200 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు.హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రాన్ని కోరుతున్నప్పటికీ స్పందన లేదని విమర్శించారు. నగర వాసుల అవసరాల కోసం కేంద్రం సహకరించాలని డిమాండ్ చేశారు.ఔటర్ రింగ్ రోడ్‌కు అనుసంధానంగా ప్రాంతీయ రింగ్ రోడ్డుకు రూపకల్పన పూర్తైందన్నారు. రెండేళ్లలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. గోదావరి నీటిని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కొత్త ప్రాజెక్టును చేపడతామని చెప్పారు.ఇప్పటివరకు 65 వేల ఉద్యోగాల భర్తీ చేశామని, పెట్టుబడులు, పరిశ్రమలు రావడంతో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పక్కపక్కన సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, దయానంద్ గుప్తా, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఆర్‌డీసీ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, ఆర్డీఓ రాజేశ్వరరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పారిజాత, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికీ న్యాయం చేస్తున్నాం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకులు ప్రజల సంక్షేమాన్ని గాలికొట్టేశారు. తమ నియంతృత్వపు విధానాలతో ఎంతోమంది రేషన్ కార్డుల నుండి బయటపడ్డారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబాన్ని గుర్తించి రేషన్ కార్డులు మంజూరు చేస్తోంది. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా బియ్యం అందిస్తోంది. ఇది గర్వించదగిన విషయం అన్నారు.



## జన హిత పాదయాత్ర మార్గాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కొనసాగించనున్న జనహిత పాదయాత్ర మార్గాన్ని, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర ఆర్మూర్ నియోజకవర్గంలోనీ ఆలూరు మండల కేంద్రంలో మొదలై గగ్గుపల్లి, ఇస్సాపల్లి, సుభాష్ నగర్, ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు రోడ్డు, కాశి హనుమాన్ వీధి, జెండా గల్లి, గోల్ బంగ్లా మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని, పట్టణంలోని పాత బస్టాండ్ లో బహిరంగ సభ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయి బాబా గౌడ్, ఆర్మూర్ మాజి మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజి వైస్ చైర్మన్ లింగ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జీవన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, రవికాంత్ రెడ్డి, ముక్కెర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## TWJA జిల్లా 2వ మహాసభ కరపత్రాలు ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా రెండో మహాసభ కరపత్రాలను గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గూడూరు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, జర్నలిస్టుల సమక్షంలో గూడూరులో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ట్రైబల్ జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు. అభివృద్ధిలో భాగస్వాములుగా మారాలి" అని పిలుపునిచ్చారు. ఆగస్టు 8న మహబూబాబాద్ పట్టణంలో జరిగే మహాసభకు హాజరుకావాలని ఆహ్వాన కమిటీ కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు ముక్తవరం సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గుర్రం ఏకాంబరం, టిడబ్ల్యూజేఏ రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగీలాల్ నాయక్, జిల్లా నాయకులు లింగాల కిరణ్, భూక్య మోహన్, ఐజేయు గూడూరు మండల నేతలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కె. మదన్ మోహన్ రావు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు 'ఎక్స్' వేదికగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద

■ సాగర్ 26గేట్లు నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు



**చట్టం :** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు జలాశయానికి భారీగా వరద నీరు వస్తోంది. దీంతో ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. కాగా అధికారులు ప్రాజెక్ట్ 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ అందాలను తిలకించేందుకు పర్యాటకులు భారీగా సాగర్ కు తరలివస్తున్నారు. నాగార్జునసాగర్ కు 2 లక్షల 57 వేల 291 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 585.20 అడుగులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటి నిల్వ 298.0120 టీఎంసీలు ఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొత్తం 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా 24గేట్లను 5 అడుగుల మేర, 02 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి 2 లక్షల 09 వేల 966 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు ప్రాజెక్ట్ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. వరద ప్రవాహం ఆధారంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు చేపడతున్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు తెరిచి నాలుగు రోజులు కావస్తున్న,వరద ప్రవాహం అదేవిధంగా కొనసాగుతుంది, సాగర్ అందాలు చూసి తిలకించేందుకు పర్యాటకుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది.



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి తదితరులు.



## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలి

**చట్టం / హనుమకొండ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈరోజు సంబంధిత అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాలు వారోత్సవాన్ని ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జరుపుకుంటామని ఈ సంవత్సరం థీమ్ "తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి" గా నిర్ణయించారని దానికి అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వారోత్సవం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు, పాలసీ నిర్ణేతలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం. తల్లిపాల ప్రారంభంలో ఆలస్యం, ఉద్యోగ సమయంలో తల్లులకు మద్దతు లోపాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని తగిన విధాన మార్పులకు దారితీసే విధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి తెలియజేశారు .ఈ సందర్భంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల సందర్శనలతోపాటు తల్లులకు మద్దతు, కౌన్సెలింగ్, తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్ల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ ,సిడిపిఓలు విశ్వజ ,స్వాతి , పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ సుమలత, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ప్రైవేట్ ఆస్పత్రుల నిలువు దోపిడీ..?

- ప్రభుత్వ అనుమతులు లేకపోయినా బహిరంగంగా ఆస్పత్రిలో నిర్వహణ
- డయాగ్నస్టిక్ సెంటర్లు అధికంగా ఏర్పాటు..
- పేదల నుంచి రక్త పరిక్షల పేరుతో అధిక డిమాండ్ వసూళ్లు..
- పట్టించుకోని జిల్లా వైద్యశాఖ అధికారులు..




**చట్టం న్యూస్ జహీరాబాద్:** తెలంగాణ, కర్ణాటక, సరిహద్దులో ఉన్న జహీరాబాద్ కేంద్రంలోని ప్రైవేటు వైద్యుల దోపిడి పెరిగిపోయింది. రాష్ట్ర సరిహద్దులో ఉండడం మారుమూల గ్రామాలు, తండాల్లో ప్రైవేటు వైద్యులు (ఆర్.ఎం.పి)లు అందిన కాడికి దోపిడీ చేస్తున్నారు. జ్వరము, జలుబు, వచ్చిందని ప్రైవేట్ వైద్యుల వద్దకు వెళితే వారు పేద ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. జహీరాబాద్ తో పాటు ఆయా మండల కేంద్రలల్లో తోపాటు పలు గ్రామాలలో ఆర్ఎంపీ వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రిలో ఏర్పాటు పాలిక్లినిక్ ఏర్పాట్లు చేసుకొని అందిన కాడికి డబ్బులు వసూలు చేస్తున్నారు. పేదల నుంచి ఇష్టారాజంగా పరీక్షల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వైద్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆస్పత్రులకు అనుమతులు లేకపోయినా బహిరంగంగా దవాఖానాలు ఏర్పాటుచేసి రక్త పరీక్షలు, వైద్యం చేస్తున్నారు. మెడికల్ షాపులకు ప్రభుత్వ అనుమతి లేకపోయినా మందులు అమ్మకాలు చేస్తున్నారు. రక్త పరీక్షలు చేసేందుకు జిల్లా వైద్య శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉన్న ఎలాంటి అనుమతులు లేకుండా అన్ని ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో మూత్ర పరీక్షకు రూ. 600 నుంచి 800 వరకు వసూలు చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికా రులకు పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. కావున ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రైవేటు ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు నిర్వహించిన కూడా తూత్ మంత్రంగా గానే తప్ప చేసింది ఏమీ లేదు. పేరుకే తనిఖీ లు మాత్రమే చెయ్యడం. మళ్ళీ వెంటనే పర్మిషన్ తీసుకుని మళ్ళీ అదే దందా చేస్తున్నారు. ముఖ్యంగా దవాఖానాల్లో ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా పేద ప్రజల నుంచి అందినకాడికి దోపిడీ చేస్తున్నారు. తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర,కు చెందిన ఆర్ఎంపీ వైద్యులు మండలంలో ఆసుపత్రులు ఏర్పాటు చేసి వైద్య చికిత్సలు చేస్తున్నారు. గతంలో ప్రైవేట్ ఆస్పత్రిలో కాంపౌండర్ గా పనిచేసిన వ్యక్తులు కూడా ప్రస్తుతం డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. కావున తక్షణమే జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని నివారించాలని జహీరాబాద్ ప్రజలు కోరుతున్నారు..

## RMP, PMPల సంఘం జిల్లా అధ్యక్షుడికీ ఘనంగా సన్మానం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** ఆర్ఎంపి& పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నిజ్జన విట్టల్ ను శుక్రవారం మండలంలోని ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులు మండల కేంద్రంలో పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.పి, పిఎంపి వైద్యులు మాట్లాడుతూ తమ తోటి సహచర వైద్యుడు, తమ మండలానికి చెందిన నిజ్జన విట్టల్ ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషదాయకమన్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నిజ్జన విట్టలు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో తనకు అప్పజెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని, ఆర్.ఎం.పి, పిఎంపీల సంఘం అభివృద్ధికి, అలాగే ఆర్ఎంపి &పిఎంపీల సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానన్నారు. తాను ప్రతి ఆర్ఎంపీ, పి.ఎం.పి వైద్య మిత్రునికి అందుబాటులో ఉంటానని అన్నారు ఏమైనా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు భీమ్ రాజ్, మౌలానా, గంగారాం, మారుతీ, భాస్కర్,మల్లేశం, విజయ్, వీరేశం రాజేందర్, రాజు, తిరుపతి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ ఫాల్స్ హై స్కూల్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ సెరెమెని కార్యక్రమం



**చట్టం రామగుండం :** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో "వరల్డ్ స్కార్ఫ్ డే" దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సెయింట్ ఫాల్స్ హై స్కూల్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ సెరెమెని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ముప్పిడి రవీందర్ రెడ్డి పర్సనల్ మేనేజర్ ఆర్జీ.1 హాజరు అయి కార్యక్రమంలో భాగంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు స్కార్ఫులు ధరింప చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ హై స్కూల్ డైరెక్టర్ ఫాదర్ షిబిన్ మ్యాథోస్ జాన్, హెడ్ మిస్ట్రెస్ వాణి, గైడ్ కెప్టెన్ కే లక్ష్మి కుమారి, స్కౌట్ మాస్టర్ డి.కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు కొత్తగూడెం నుండి డిఒసి వి. వెంకటస్వామి, ఏఎస్ఒసి పి. సాయి నిరంజన్, స్థానిక సీనియర్ రోవర్ లీడర్లు కే. బుచ్చయ్య, దేవేందర్, గట్టు మల్లు, రామ్ చందర్, రాజయ్య, జి.కుమార్, సతీష్, ఎస్.జ్యోతి, నీలిమ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణి



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో శుక్రవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సాజిద్ ఖాన్ గ్రామంలోని బిసి కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నేతలు శివకుమార్, యాదగిరి, హరి భూషణ్, మోహిద్, నారాయణ, బన్సీ, సిద్దిరాములు, శ్రీశైలం, గోవర్ధన్, గోపాల్, సాయిలు తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా సిలివేరి గణేష్



**చట్టం నిజామాబాద్:** చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ కు చెందిన సిలివేరి గణేష్ ను రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తూ తీర్మానించింది. ఇంతకు ముందు రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఉన్న గణేష్‌కు ఈ పదోన్నతి కల్పించారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని సమైక్య రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది. చేనేత రంగం అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి గణేష్ చేసిన కృషిని గుర్తించి ఈ పదవిని అప్పగించినట్లు పేర్కొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ




**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా వ్యాప్తంగా 9994 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా ,మాసాయిపేట మండల కేంద్రంలలో రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి తో కలిసి కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో నిరుపేదలు వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇంకా కొంతమంది రేషన్ కార్డు లేని వారు ఉన్నారని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకుంటే వారికి రేషన్ కార్డులు అందే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని, రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఒక ప్రామాణికమని ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉపాధి హామీల కూలీలకు 12 వేల రూపాయలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ సగం మందికి అయ్యాయని తెలిపారు మిగతా వాళ్లకు చేయాలని ప్రభుత్వానికి సునీత లక్ష్మారెడ్డి తెలిపారు కొంతమంది రైతులకు అవుక తౌకలు ఉన్నందువల్ల వల్ల రుణమాఫీ కాలేదనించారు మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జై చంద్ర రెడ్డి మాసాయిపేట మండల తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఆర్ఐ దన్ సింగ్, ఎంపీడీవో విశ్వేశ్వర్, ఇరు పార్టీ నాయకులు బి ఆర్ఎస్ మాసాయి పేట మండలం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిటిమిళ్ల నాగరాజు, నరేందర్ రెడ్డి, కిష్టా గౌడ్, ప్రతాప్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాసాయిపేట కాంగ్రెస్ అధ్యక్షడు శ్రీకాంత్ నాగి రెడ్డి, శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దశరథ, మల్లేష్‌యాదవ్, పవన్, మండల బిజెపి అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగలింగేశ్వర ఆలయాన్నీ దర్శించుకున్న నాగ సాధువులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గల నాగలింగేశ్వర ఆలయానికి శుక్రవారం రోజు నాగ సాధువులు వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హారతి ఇచ్చి పూజలు చేశారు. వీరు జ్యోతిర్లింగాల దర్శనార్థం ఉజ్జయినీ నుండి శ్రీశైలం వెళ్తు ఇక్కడున్నా బ్రమ్మ సూత్ర శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడికి వచ్చిన భక్తులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు రాజయ్య, రెడ్డి ప్రకాష్, పూజారి నారాయణ, సుమన్, కలిగొట గంగాధర్, కుకునూర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట గళం పాట విడుదల



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సీడ్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం రోజు రైతు జేఏసీ ఆధ్వర్యంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా రైతాంగ పోరాట గళం పాట విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జేఏసీ. కన్వీనర్ లింగారెడ్డి అధ్యక్షత వహించగా ఈర్గల సుమన్, రచించి గానం చేసిన రైతాంగ పోరాటగలం పాటను రైతు ఐక్యకారచరణ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ వి.ప్రభాకర్ నిజామాబాద్, ఆర్మూర్, జగిత్యాల రైతు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జేఏసీ నాయకులు వి ప్రభాకర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రైతులు పోరాటాలు చేసి పోలీసు దెబ్బలను ఓర్చుకొని అక్రమ కేసులను, జైలు జీవితం ఎదిరించి ఎర్రజొన్నల మద్దతు ధరకు, పసుపు బోర్డు సాధనకై పోరాటం చేశారన్నారు. దశాబ్దాలుగా ఈ ఉద్యమాన్ని తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఆర్మూర్ వైపు చూసేలా ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు. కష్టాలను, నష్టాలను భరించి ఏకతాటిపై వచ్చి అన్ని పార్టీలు తమ ఎజెండాలను, జెండాలను పక్కకు పెట్టి ఉద్యమంలో నడిచారన్నారు. అన్ని కష్టాలను అన్ని బాధలను దిగమింగుకొని పోరాటాలను కొనసాగించారన్నారు. ఆ పోరాటాలను గుర్తుచేస్తూ కామ్రేడ్ సుమన్ తన మదిలోని భావాలను ఆర్మూర్ రైతన్న పోరాటాల గుర్తులను తన రచన రూపంలో పాటగా మలిచి పాడి ఈరోజు మన ముందుకు ఆవిష్కరణకు తీసుకొచ్చారన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తూ రైతంగ ఉద్యమాలను ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకోవాలని వారు తెలియజేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు గొప్ప చెప్పే కేంద్ర ప్రభుత్వ కుక్కలను ఎదిరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వి.ప్రభాకర్ మాట్లాడుతూ ఎర్ర జొన్నలు, పసుపు బోర్డు పోరాటంలో పాల్గొన్న రైతులందరి కేసులు ఎత్తివేయాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎర్రజొన్న కొనుగోలు చేస్తారని హామీ ఇచ్చి మోసం చేసిందని, ఎర్ర జొన్నలు కొనిపించే బాధ్యత రైతాంగ పోరాట నాయకుడిగా అన్వేష్ రెడ్డి పై ఉందని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ నటివిజయశాంతిని కలిసిన తౌటం ఝాన్సీరవీందర్



**చట్టం, కమలాపూర్ :** హైదరాబాద్‌లో ప్రముఖ నటి మరియు కాంగ్రెస్ శాసనమండలి సభ్యురాలు విజయశాంతిని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని, గెలుపు కోసం సహకరించాలని విజయశాంతిని కోరారు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పోతనవేన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలనడం సరికాదు



**చట్టం, తూప్రాన్:** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాబూరావు పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పిర్యాదు చేశారు. శుక్రవారం తూప్రాన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితానుంచి లంబాడీ, సుగాలి, బంజారా తెగలను తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపి సోయం బాబురావులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం సరికాదని దీనివెనక కుట్ర దాగి ఉందని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ నాయక్ అన్నారు. లంబాడీలకు వ్యతిరేకంగా కేసు వేసింది కాంగ్రెస్ పార్టీకు చెందిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాపూరావు లపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకొని వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లంబాడాల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు లంబాడీలపై విషం చిమ్మడం సరికాదన్నారు. ఇదంతా లగచర్లలో లంబాడీలు తిరుగుబాటు చేసినందుకే తమ వర్గాన్ని ఇబ్బంది పెట్టెందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే మంత్రివర్గంలో లంబాడీలకు చోటు కల్పించలేదు. అన్న దమ్ము మ్ములాంటి ఆదివాసీ, గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని యావత్ లంబాడీ జాతి గమనిస్తుందని పేర్కొన్నారు. దీన్నివెంటనే సిఎం రేవంత్ రెడ్డి సరిదిద్ది వారితో మాట్లాడి పిటిషన్ వెనక్కు తీసుకునేలా కృషి చేయాలన్నారు.

## హనుమకొండలో తాత్కాలికంగా స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు

- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**చట్టం, హనుమకొండ :** హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను గురించి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ను స్టేడియంలో వసతి సౌకర్యాలపై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో, వరంగల్ జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమతో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ మంజూరు చేయాలనీ అడిగిన వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. అలాగే వెంటనే స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ తో త్వరితగతిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారని పేర్కొన్నారు. ఈ ఆగస్టు నుండే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని , అలాగే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. బిసిసిఐని సంప్రదించి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి నిధులు, అలాగే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అందులో భాగంగానే జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ని తాత్కాలికంగా ప్రారంభించడానికి ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## బిచ్కుందకు చేరుకున్న అమర్నాథ్ యాత్రికులు



**చట్టం బిచ్కుంద:** అమర్నాథ్ యాత్ర వెళ్లిన బిచ్కుంద యాత్రికులు నారం సాయి, నగేష్ గురువారం ఇక్కడకు సురక్షితంగా చేరుకున్నారు. యాత్రికులకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పట్టణ ప్రవేశ మార్గంలో ఎదురేగి స్వాగతం పలికారు. అవరోధాలను అధిగమించి అమర్నాథ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చిన యాత్రికులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా బంధుమిత్రులు పూల వర్షం కురిపించారు. అనంతరం స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాత్రికులకు స్వాగత సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. జమ్ముశ్రీనగర్ హైవే మార్గంలో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగి పడటం తో వీరు చేపట్టిన అమర్నాథ్ యాత్ర ప్రమాదకరంగా మారింది. రహదారులు మూసివేయడంతో వీరంతా మార్గమధ్యలో చిక్కుకుపోయారు. అయితే సీఆర్పీఎఫ్ జవాన్లు వీరిని సురక్షితంగా రక్షించి అక్కడి సమీప ప్రాంతంలోని క్యాంపునకు తీసుకెళ్లి వసతి కల్పించారు. అక్కడ బస చేసిన యాత్రికులు పరిస్థితులు మెరుగవ్వగానే అమర్నాథ్ చేరుకొని దర్శనం చేసుకున్నారు. కొన్ని రోజుల పాటు కొనసాగిన యాత్ర గురు గురువారం బిచ్కుందకు చేరుకోవడంతో ముగిసింది.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం బోర్గం గ్రామంలో శుక్రవారం అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్తియాదవ్ భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రజలకు అందుబాటులో తెచ్చి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని దృఢసంకల్పంతో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి చొరవతో రెంజల్ మండల పరిధిలో ప్రతి గ్రామములో నిరుపేద కుటుంబాల స్వంత కలలు నెరవేర్చడానికి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టుకునే విధముగా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టుకునే లబ్ధిదారులు నాణ్యతతో కూడిన పనులతో నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి మంజూరు అయ్యే విధంగా మన ప్రియతమ నాయకులు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టుకునే లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు అందే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాణి కరోబార్ మహేందర్, లబ్ధిదారులు, ప్రజలు, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్.. నెల రోజుల్లో 68 మంది బాలల గుర్తింపు ఎస్పీ రాజేష్ చంద్ర



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 68 మంది బాలలను గుర్తించడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 68 మందిలో 30 మంది బాల కార్మికులు ఉండగా 38 మంది బడిబయటి పిల్లలు ఉన్నారని, ఇందులో 59 మంది బాలురు, 9 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.

**బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడాదిలో రెండుసార్లు ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించిందని ఎస్పీ పేర్కొన్నారు. దీంట్లో భాగంగా తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అందులో భాగంగా జిల్లాలో ఈ ఏడాది జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ లేబర్, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, రెవెన్యూ, హెల్త్, వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీంలుగా ఏర్పాడ్డామన్నారు. ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 68 మంది బాలబాలికలను గుర్తించి సీడబ్ల్యూసీ ముందు వారిని హాజరు పర్చామని వివరించారు.

**తల్లిదండ్రులకు కౌన్సెలింగ్**

తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి పిల్లలను అప్పగించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. 18 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 8 కేసులు నమోదు చేశామన్నారు. తరచూ బాలలతో పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## పట్టణంలో పూల వ్యాపారుల ఆందోళన



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** పూల వ్యాపారులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే నిజాంసాగర్ చౌరస్తా వద్ద కామాక్షి సూపర్ మార్కెట్లో పూలు విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సూపర్ మార్కెట్ ముందు వారు సుమారు గంటన్నర పాటు ఆందోళన చేపట్టారు.మార్కెట్ ధరకంటే తక్కువ ధరకు పూలు విక్రయిస్తూ తమకు గిరాకీ రాకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సూపర్మార్కెట్కు మద్దతుగా ఇతర వ్యాపారులు ఘటనాస్థలానికి వచ్చి వారికి మద్దతు తెలిపారు.వ్యాపారం అన్నాక అన్నిరకాల విక్రయాలు ఉంటాయని.. పూలు విక్రయిస్తే తప్పేమిటని.. వారు ఆందోళన చేస్తున్న వారిని ప్రశ్నించారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ నరహరి అక్కడికి చేరుకుని ఇరువర్గాలను సముదాయించారు. అనంతరం షాప్ ఎదుట ఆందోళన చేయవద్దని, ఏదైనా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించడంతో అక్కడినుంచి ఇరువర్గాలు వెళ్లిపోయాయి

## శాయంపేట పీహెచ్సీ, ఎంజెపి పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**చట్టం /హనుమకొండ:** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. వార్డులో పొందుతున్న పేషంట్లతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంజెపి పాఠశాలలో పలు తరగతులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల సంఖ్య అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ నారాయణ, స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం



**చట్టం /పరకాల :** పరకాల పట్టణ ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వయానా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని,2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీ కి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళల ను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాం ట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుకేంద్రాలు, డెయిరీ యూనిట్, ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతోమహిళా సంఘాలు బస్ లు కొనుగోలు ద్వారా ఆర్థికంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు.ప్రజా రవాణాకు సంబంధించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.త్వరలో పరకాల డిపోకు మరిన్ని బస్ లు రాబోతున్నాయని,పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని,ఉచిత బస్ ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
శనివారం
2.08.2025


## పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



**చట్టం న్యూస్ బాన్సువాడ :** ఆగస్టు 10 తేదీన రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వట్టికూడి రామారావు గౌడ్ పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి గౌడబిడ్డ కృషి చేయాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో కామారెడ్డి జిల్లా నుండి అధిక సంఖ్యలో గౌడ సోదరులు హాజరై పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈపోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జై గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బొంబోతుల లింగాగౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,ఇందూరి సిద్ధా గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రోళ్ల శేఖర్ గౌడ్, జై గౌడ ఉద్యమం మాచారెడ్డి మండల అధ్యక్షులు బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, పల్లె దేవేందర్ గౌడ్, భూపతి గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలి



**చట్టం, కమలాపూర్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈరోజు సంబంధిత అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాలు వారోత్సవాన్ని ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జరుపుకుంటామని ఈ సంవత్సరం థీమ్ "తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి" గా నిర్ణయించారని దానికి అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వారోత్సవం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు, పాలసీ నిర్ణేతలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం. తల్లిపాల ప్రారంభంలో ఆలస్యం, ఉద్యోగ సమయంలో తల్లులకు మద్దతు లోపాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని తగిన విధాన మార్పులకు దారితీసే విధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జయంతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల సందర్శనలతోపాటు తల్లులకు మద్దతు, కౌన్సెలింగ్, తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్ల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, సిడిపిఓలు శ్రీమతి విశ్వజ, స్వాతి, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీమతి సుమలత, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, రెవిన్యూ అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. వెల్దుర్తి మండలం 385 నూతన రేషన్ కార్డులు, 1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. వెల్దుర్తి మండలం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రేషన్ కార్డు కుటుంబానికి గుర్తింపు అన్నారు, దీని ద్వారా బియ్యం తీసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలకు విద్యా, స్కాలర్షిప్, సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు ఇది ఉపయోగపడుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు కలెక్టర్ ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాను మరణిస్తూ... ఆరుగురికి పునర్జన్మ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లిజిల్లా మొగుళ్ళపల్లి మండలం . ఆకినపల్లి వాసి బండి కిరణ్ జూలై 27 నబీపీ పెరిగి కింద పడి తలకు గాయం నకు గురి కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రయివేట్ హాస్పిటల్ లో చేరి,చికిత్స పొందుతూ." బ్రెయిన్ డెత్ కాగా" పుట్టడు దుఃఖములో ఉన్న తల్లిదండ్రులు సుదర్శన్ గౌడ్ జీవన్ దాన్ ప్రభుత్వ సంస్థ వైద్యులు, సిబ్బంది, కౌన్సిలింగ్ చేసి, అభాగ్యుల రక్షణ నిమిత్తం అవయవ దానం చేయండి అని కోరగా.. మృతుని కాలేయము 'రెండు కిడ్నీలు ఊపిరి తిత్తులు దానం చేయడం తో 6 ఆరుగురికి పునర్జన్మనిచ్చినవాడైనాడు. శుక్రవారం జరిగిన దశ దిన కార్యక్రమం సందర్భంగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి ఇంటి యందు సంస్మరణ సభ నిర్వహించి, ఆరుగురు అభాగ్యులకు ప్రాణం పోసిన మృతుడి ఆత్మశాంతికై అందరూ మౌనం పాటించి, శ్రద్ధాంజలి నివాళులు అర్పించి, జోహార్లు చెప్పడం జరిగింది. అవయవ దాన త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపి, శాలువాతో సత్కరించి, అవయవ దాన అభినందన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల కు అవయవ దానం పై అవగహన కల్పించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెళ్లి ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునగాల పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి చంద్ర మౌళి పాల్గొని అవగహన కల్పించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్షలు



**చట్టం న్యూస్ బాన్సువాడ :** ఏఐటీయూ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల నిరాహార దీక్ష చేశారు .సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి కి అందజేశారు. ఈ నిరాహార దీక్షలకు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి దీక్షలో పాల్గొన్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి వస్తున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మధ్యాహ్నం ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని, మంచి లక్ష్యంతో ప్రభుత్వం ఆ పథకాన్ని తీసుకొచ్చిన ఆచరణలో మాత్రం ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితుల్లో ప్రభుత్వం పథకాన్ని కొనసాగించడం సరికాదని అన్నారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టే కార్మికులు కూడా అదే సామాజిక వర్గానికి చెందిన పేదవారేనని ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఆరు నెలల తరబడి కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెట్టిన బిల్లులు చెల్లించకపోతే ఏ రకంగా భోజనాన్ని వండి పెడతారని ప్రశ్నించారు.

## బీరువా ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లిన దొంగలు



**చట్ట మహబూబాబాద్:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఓ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. బీరువా ధ్వంసం చేసి రూ 25 వేల నగదు, వస్తువులు అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఘటనకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సొంత భవనాల్లేక మండల అధికార యంత్రాంగం అవస్థలు

- **అద్దె భవనాలతో... అవస్థలు**
- **సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్**







**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** జిల్లా పరిధిలోని చౌదరిగూడ మండలాన్ని ఏర్పాటుచేసి తొమ్మిదేళ్లు గడిచినా...ఇప్పటికీ శాశ్వత ప్రభుత్వ భవనాల నిర్మాణం జరగకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాలన, సౌకర్యాల కొరతతో ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ పాలన ప్రజల దాకా చేరాలంటే కార్యాలయాలు కీలకంగా ఉంటాయి. కానీ జిల్లేడు చౌదరిగూడ మండలంలో పరిస్థితి భిన్నంగా ఉంది. మండల పోలీస్ స్టేషన్, ఎంపీపీ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం వంటి అనేక ప్రభుత్వ శాఖలు సొంత భవనాల్లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వీటిలో కూడా మౌలిక వసతుల కొరత ప్రజలను, ఉద్యోగులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేస్తోంది. మండల పోలీస్ స్టేషన్ ప్రస్తుతం ఓ చిన్న అద్దె గదిలో కొనసాగుతోంది. పోలీస్ సిబ్బందికి సరైన విశ్రాంతి గదులు లేవు. శౌచాలయాలు లేవు. అత్యవసర సదుపాయాలు లేకపోవడంతో రాత్రివేళల డ్యూటీలు చేస్తున్న సిబ్బంది తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఇలా ఉండగా ప్రజలు తమ ఫిర్యాదులు చెప్పుకోవడానికైనా తగిన ప్రదేశం లేదు.

**ఎంపీపీ, రెవెన్యూ కార్యాలయాలు కూడా అదే దుస్థితి**

మండల అభివృద్ధికి ముఖ్యమైన ఎంపీపీ కార్యాలయం సైతం అద్దె భవనంలో నడుస్తోంది. ప్రజలు ఎటువంటి పనులకైనా ఎదురుచూపులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగులు కూడా తక్కువ స్థలంలో పని చేయాల్సి రావడంతో దస్తావేజుల నిర్వహణకూ ఇబ్బంది ఏర్పడుతోంది. మండల తహసీల్దార్ కార్యాలయంలోనూ అదే పరిస్థితి నెలకొంది. ప్రజలకు అనుగుణంగా అత్యవసర కార్యక్రమాలకు అనుగుణంగా రైతు వేదిక ను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మండలానికి తగిన భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వ భూమి ఉండి కూడా భవనాలు ఎందుకు నిర్మించడంలేదో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ శాఖల పని తీరులో మెరుగుదల కోసం, అధికారులు, ప్రజలకు సౌకర్యం కోసం, శాశ్వత భవనాల నిర్మాణం అవసరమని స్పష్టం చేస్తున్నారు.

## అధికారులారా... మాకు న్యాయం చేయండి!

- **స్టే స్టేటస్‌తో కాదు, నివాస హక్కు కావాలి**
- **రెడ్ హిల్స్ బాధితుల ఆక్రోశం... షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉద్యమం**



**చట్టం, షాద్‌నగర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం, జిల్లేడు చౌదరిగూడెం మండలం, లాల్‌పహాడ్‌లోని రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు తమ హక్కుల కోసం శుక్రవారం రోడ్డెక్కారు. తమ సొంత ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకునేందుకు అధికారులు అనుమతులు నిరాకరిస్తున్నారని ఆరోపిస్తూ, షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు తమ ఆవేదనను ధర్నా రూపంలో వ్యక్తపరిచారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బుతో ఇంటి కలను సాకారం చేసుకుందామనుకుంటే, అధికారుల నిర్లక్ష్యం, కొందరి దౌర్జన్యం మమ్మల్ని నడిరోడ్డున నిలబెడుతోంది. 12 ఏళ్ల క్రితం రెడ్ హిల్స్ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేశాం. కానీ, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు లేక, మా కలలు కల్లలైపోతున్నాయని కన్నీటితో వాపోయారు.

**కొందరి కుట్రలు, అధికారుల నిర్లక్ష్యం**

బాధితులు తమ గోడు వివరిస్తూ...కొంతమంది దౌర్జన్యంగా వ్యవహరిస్తూ, మా స్థలాల్లో నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటున్నారు. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాం. మూడు కోర్టు కేసుల్లో విజయం సాధించినా, అధికార యంత్రాంగం కొత్త కేసులతో కాలయాపన చేస్తోంది. ఇటీవల జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) విధించిన 'స్టే స్టేటస్‌కో' మా ఆశలపై గుండెల్లో బాంబు పేల్చింది. ఈ ఏకపక్ష నిర్ణయం మమ్మల్ని నిర్మాణాలు చేపట్టకుండా నిరోధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పట్లో డ్యాం ముంపు భయంతో లాల్‌పహాడ్‌లో ప్లాట్లు కొనుగోలు చేశాం. ఇప్పుడు అదే భూములను వివాదాస్పదమంటూ అధికారులు మాకు సమస్యలు సృష్టిస్తున్నారు. ఏదో ఒక కుట్రకు మేం బలైపోతున్నాం. మా సొంత స్థలాలపై నిబంధనలు విధించడం దారుణమని గోడును వెలపోసుకుంటున్నారు.మా ఇంటి కలలను అర్థాంతరంగా నాశనం చేయొద్దు. వెంటనే స్టే స్టేటస్‌కో ఎత్తివేసి, ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి మాకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్నవారు.. మిట్టె బాలరాజ్, వీరయ్య, రమేష్, జంగమ్మ, మల్లమ్మ, వీరమణి, కృష్ణయ్య, నర్సింలు, పుష్పమ్మ, గోపాల్, చంద్రశేఖర్, మహేందర్, వెంకటేష్ తదితర బాధితులు పాల్గొని, తమ గళాన్ని వినిపించారు.

## జనహిత పాదయాత్రకు శ్రీకారం



**చట్టం నిజామాబాద్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారు. పాదయాత్ర ఉదయం ఆలూర్ మండలం, ఎషపల్లి గ్రామంలో ప్రారంభమై, గగ్గుపల్లి గ్రామం మీదుగా సాగుతుంది. ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద పాదయాత్ర ముగుస్తుంది. అనంతరం అక్కడే బహిరంగ సభను నిర్వహిస్తారు. నిజామాబాద్ నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరూ సాయంత్రం 4 గంటలకు ఆలూరు గ్రామం చేరుకుని, పాదయాత్రను విజయవంతం చేయడానికి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పార్టీ శ్రేణులు కోరాయి. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వానికి నివేదించడమే లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## దృఢమైన శరీరం కోసం ప్రతిరోజు రన్నింగ్ చేయాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ సిద్దిపేట యందు వందన కార్యక్రమాన్ని దీప ప్రజలను చేసి ప్రారంభించిన టువంటి కాస రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు రన్నింగ్ చేయడం వల్ల దృఢమైన శరీరాన్ని సాధించవచ్చు తద్వారా ఉన్నతమైనటువంటి విద్యా ని అభ్యసించవచ్చు. మొబైల్ చూడడం టీవీ చూడడం వంటి అలవాటులకు దూరంగా ఉండి ప్రతినిత్యము వ్యాయామం చేస్తూ రన్నింగ్ ప్రాక్టీస్ చేయడం వల్ల స్వామి వివేకానంద చెప్పినట్లు ఉ క్కు నరాలు ఇనుప కండరాలు కలిగినటువంటి యువకులు తయారు కావడానికి దృఢమైనటువంటి శరీరాన్ని మనం పొందుతాం. దృఢమైనటువంటి శరీరాన్ని మనం పొందగలిగినప్పుడే ఉన్నతమైనటువంటి శిఖరాలకు చేరుకోగలుగుతాం. అంతేకాకుండా మంచి ఆహారపు అలవాట్లను చేసుకొని క్రమశిక్షణతో జీవితాన్ని గడిపినట్లు అయితే విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేదించగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు మోతుకు నరేష్ కుమార్, ఆచార్యుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**చట్టం న్యూస్ బీర్కూర్ :** బీర్కూర్ మండల కేంద్రం లోని మరియు కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకంలో మంజూరై ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ ఇంచార్జ్ ఎంపీడీవో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. గ్రామంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. తమతమ ఇండ్లను గడువు లోగా పూర్తి చేయాలని సూచించారు. త్వరితగతి నా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న వారికి బిల్లులవి గ్రీన్ ఛానల్ ద్వారా పరిశీలించి డబ్బులను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణాలను ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేయాలని లేకుంటే నిర్మించుకున్న డబ్బులు చెల్లించవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీఓ మహిబూబ్, పంచాయతీ కార్యదర్శి గంగారం, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యమ రాములు, మాజీ ఎంపీపీ రఘు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చట్టం, కమలాపూర్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె.బాబు కస్తూరిబా పాఠశాల ను తనిఖీ చేసిన అనంతరము మండల ప్రత్యేక అధికారి S.లక్ష్మణ్ గారితో కలిసి ఉప్పల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా, వారు డ్రై డే సందర్భంగా పలు గృహాలలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా, వారు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. డాక్టర్లు మరియు సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నివారణ చర్యల గురించి చర్చించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు అందించారు. పలు గృహాలలో వైద్య సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ, ప్రతి మంగళవారం మరియు శుక్రవారం తప్పనిసరిగా మండలంలోని అన్ని గృహాలలో డ్రై డే నిర్వహించాలని సూచించారు. డ్రై డే రోజున గృహ పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత గిన్నెలు, పాత కుండలు, మట్టి పెంకులు, కొబ్బరి చిప్పలు, పాత కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నీరు నిల్వ ఉంటే వాటిని పారబోసి, దోమలు గుడ్లు పెట్టకుండా చూడాలని సూచించారు. వర్షాకులో దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని, తద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

## ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌ల విడుదల కోసం విద్యార్థి సంఘాల ధర్నా



**చట్టం న్యూస్ బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం విద్యార్థి సంఘాలు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు (S) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రం లో దాదాపు 3సంవత్సరాల నుండి 8300 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించలేని పరిస్థులు నెలకొన్నాయి. దీనివల్ల విద్యార్థులు విద్యకు దూరమైయ్యే అవకాశం ఏర్పడింది. కావున విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, విద్యార్థుల భవిష్యత్ నీ కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఈ ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, రాష్ట్రం లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో టి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, పి డి ఎస్ యు డివిజన్ నాయకులు ఎన్. సాయిబాబా, శివకుమార్, ఫాజిల్, అబ్దుల్, హాకిమ్, మేఘనత్, టి ఎస్ పి డివిజన్ నాయకులు రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ టి ఎన్ ఎస్ ఎఫ్ డివిజన్ నాయకులు గణేష్, శ్రీను, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్‌లో బేకరీలపై తనిఖీలు – జరిమానాలు, డ్రై డే అవగాహన



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో గల సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు పురపాలక సంఘం ఆధ్వర్యంలో కార్యాలయంలో శానిటేషన్ వర్కర్స్ మరియు మహిళా సంఘం సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని గౌరవ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. డాక్టర్ అజయ్ పవర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. మరియు కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. పట్టణంలోని పలు బేకరీలను తనిఖీ చేసి జరిమానా విధించడం జరిగిందని గౌరవ కమిషనర్ తెలిపారు. అపరిశుభ్రమైన వాతావరణం ఉండడంతో బేకరీ వారికి 2000 రూపాయలు జరిమానా విధించారు. బేకరీలో హోటల్స్ వారు తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉండాలని మరియు నాణ్యమైన వస్తువులను విక్రయించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించే డ్రై డే - కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ఇండ్లలో అవగాహన కల్పించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. దోమల లార్వా స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించి - ఇంటి లోపల, బయట నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారుఇంట్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, టీ కప్పులు ఉండకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రములు శుభ్రం చేసుకోవాలన్నారు. కూలర్లు, ఫ్రిజ్, A.C లలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, కిటికీలు, డోర్లకు దోమల జాలీలు అమర్చుకోవాలి. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్. ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్, ఆశ వర్కర్, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా.. ట్రాక్టర్ పట్టివేత

**చట్టం ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం అవును గ్రామ శివారులో ట్రాక్టర్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, రిమాండ్కు తరలించామని ఎస్ఐ గణేశ్ ఈరోజు తెలిపారు. వెంకటాపూర్ వాసి రేపాక రామస్వామికి చెందిన ట్రాక్టర్ ద్వారా మామిండ్ల పరశురాములు అనే వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డాడన్నారు. వాహనాన్ని సీజ్ చేశామని, ఓనర్, డ్రైవర్లపై కేసు నమోదు చేసి, వారిని రిమాండ్కు తరలించామని ఎస్ఐ గణేష్ చెప్పారు.

## అజ్ఞానాన్ని తొలగించే అఖండజ్యోతి శబరమ్మ

- **బలరాం జాదవ్**



**చట్టం, బోథ్ :** తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో సద్గురు శ్రీ శబరిమాత అఖండజ్యోతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధానకార్యదర్శ బలరాం జాదవ్ పాల్గొన్నారు. శ్రావణమాసంలో అమ్మవారి జ్యోతి నిరంతరంగా మాసం పాటు వెలుగుతుంది. అమ్మవారు నిత్యం అలంకరణతో భక్తులకు దర్శనమిస్తారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక భావం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. బలరాం మాట్లాడుతు కజ్జర్ల గ్రామం అన్ని రంగాల్లో ముందుందని భక్తిలో కూడా ముందుందని కొనియాడారు. ఆధ్యాత్మికచింతన అనేది ప్రస్తుత జీవన విధానానికి అవసరమని, దీని వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ అఖండజ్యోతి 30 రోజులపాటు దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులకు శబరమ్మ రూపంలో దర్శనమిస్తారని అన్నారు. ప్రతీ సంవత్సరం ఒక్కో ఊరిలో వెలుగుతుందని ఈ సంవత్సరం కజ్జర్ల గ్రామంలో శబరిమాత అఖండజ్యోతి వెలిసిందని అన్నారు. అనంతరం శుక్రవారం రోజు సుంకిడి గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పిలువగానే వచ్చినందుకు గ్రామస్తులు శాలువ తో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com